# ఆఖరి ప్రయాణం

ఆకెళ్ళ

**ప**ట్టాలను అదరగొట్టుకుంటూ హౌరా మెయిల్ చకచకా సాగిపోతోంది. అసలే బండి లేటులో రన్ అవుతోందేమో... డ్రైవర్ లేటు కవరు చేసే ప్రయత్నం చేస్తున్నాడు.

కాలాన్ని వెనక్కి తోసుకుంటూ జీవితం ముందు కెళ్తున్నట్టు... టెలిగ్రాఫ్ స్తంభాల్ని వెనక్కి తోసుకుంటూ రైలుబండి ముందుకెళ్ళిపోతోంది.

అన్ని పెట్టెల్లో జనం కిక్కిరిసి వున్నారు. ఆఖరి పెట్టెలో వున్న సీతారామయ్యగారు గార్డు డ్యూటీ బుక్‌లో రైలు విడదవోలు స్టేషను ఎన్నిగంటలకు వదిలిందో రాసి పుస్తకం మూశారు... ఆ తర్వాత కిటికీలోంచి బయటకు చూశారు.

పచ్చటి పంట పొలాల మధ్య నుంచి రైలు దూసుకుపోతోంది...

'ఆకుపచ్చ తివాచి మీద నుంచి రైలు వెళుతోందా'? అనిపించింది సీతారామయ్యగారికి.

దూరంగా బడి ఎగగొట్టిన నలుగురు పిల్లలు... పంటకాలువ ప్రక్కన ఎగిరే సీతాకోకచిలుకల్ని పట్టుకునేందుకు గంతులేస్తున్నారు.

''గుప్పెట్లోకి చిలక రావడం లేదు కాబోలు' నవ్వుకున్నారు సీతారామయ్యగారు.

చిన్నప్పుడు రంగు రంగుల సీతాకోక చిలుకని చేజిక్కించుకోవాలనే ఆశ-పెద్దయిన తర్వాత రంగు రంగుల జీవితాన్ని గడపాలనే ఆశ... చేజిక్కితే ఆనందమే. అలాకాక కాలు జారితే... పక్కనే కాలువ... దాంట్లో ఏకంగా కొట్టుకుపోవడమే... మళ్లా ఎక్కడ తేలుతామో ఏంటో...' తన ఆలోచనలకు తనే నవ్వు కున్నారు సీతారామయ్యగారు.

బండి వేగం తగ్గినట్టు అనిపించింది సీతారామయ్యగారికి.మరుక్షణం లైను బాగోలేదని వచ్చిన కాషన్ ఆర్డర్ జ్ఞాపకమొచ్చింది. అందువల్ల వేగం తగ్గి వుండవచ్చు... తనలోనే గొణుక్కుని కిటికీలోంచి బయటకు చూడసాగారు సీతారామయ్యగారు.

ఎక్కడో దూరంగా వున్న మామిడిచెట్టు మీద నుంచి కోయిల కూస్తోంది. పచ్చటి పొలాలు... సన్నటి ఏరు... వంపులు తిరిగిన కాలిబాట త్రుటిలో వెనక్కి వెళ్ళిపోయాయి.

జీవితంలో ఎన్నో మజిలీలు. జీవితం రైలు ప్రయాణం. గమ్యం చేరిన వాళ్ళు రైలు దిగి వెళ్ళిపోతారు. కొత్తవాళ్ళు వస్తూనే వుంటారు. ప్రయాణం అనంతం... ఎన్నో స్టేషన్లు... బాల్యం... యవ్వనం... వార్థక్యం... ఇలా వరుసగా అన్ని స్టేషన్లు దాటి ప్రయాణం మహాప్రస్థానం కేసి సాగిపోవాల్సిందే...!

ఒకటా రెండా! నలభై సంవత్సరాల ఈ ప్రయాణం... కాస్సేపటిలో ముగిసిపోబోతోంది.

తను వార్థక్యంలో అడుగుపెట్టాడనే దానికి సూచన ఈ రిటైర్‌మెంట్... గార్డుగా తన పదవీకాలం ఈనాటితో ముగిసిపోతుంది. బరంపురంలో... ఓ పెంకుటింట్లో యాభై ఎనిమిది సంవత్సరాల క్రితం కెవ్వున కేకవేస్తూ తను భూమి మీద పడ్డాడు.

ఆ ఘడియలోనే ఒక జీవి జననం... అదే ఘడియలో మరో జీవి మరణం... తను పుడుతూనే తల్లికి భవబంధాల్నించి విముక్తి ప్రసాదించాడు.

తండ్రి నిరసన... పినతల్లి చీదరింపు... తెలియని ఉక్రోషం... ప్రపంచం మీద కసి... తల్లి ఒళ్లో గారాలు కుడిచే పిల్లల మీద ద్వేషం... పెద్దలు చెప్పినదాన్ని కాదనాలనే మొండితనం... పరీక్ష పోవడం... తను ఇల్లు వదిలి కలకత్తా పారిపోవడమూ... అన్నీ గుర్తొచ్చాయి సీతారామయ్యగారికి.

పద్మవ్యూహం లాంటి నగరం కలకత్తా. ఎన్ని రైలు పెట్టెలో... ఎన్ని రైలు పట్టాలో... కలకత్తా అంటే రైలు స్టేషనే అనుకునేంత పెద్ద రైలుస్టేషను.

జీవిత పుస్తకం చెదలుపట్టిన జనం... ఎందరో మూలగా పడుబడిన రైలుపెట్టెల్లో కాపురాలు వుంటున్నారు.

ఓ పాత రైలు పెట్టెలో తనూ తలదాచుకున్నాడు. ఏ క్షణంలో తను ఆ రైలు పెట్టెలో అడుగుపెట్టాడో... ఆ క్షణమే రైలుకి జీవితానికి విడదీయలేని బంధం ఏర్పడిపోయింది.

కలకత్తా రైలు వర్కుషాపులో రోజు కూలీతో ప్రారంభమైన రైలు జీవితం నలభై ఏళ్ళు సాగింది. మరికొన్ని నిమిషాల్లోపునే ముగియబోతోంది.

రోజుకూలి, కళాసి, స్టోర్‌మేన్, బ్రేక్స్‌మేన్, గార్డు, పాసింజర్ గార్డు, మెయిన్ గార్డు... ఎన్ని దశలు... ఎంత జీవితం... గొంగళిపురుగు సీతాకోక చిలుకైంది.

ఇప్పుడు భగవంతుడు ప్రత్యక్షం అయి నీ జీవితం అంతా నీకు తిరిగి ఇస్తాను. సినిమా రీలులా నీ జీవితాన్ని వెనక్కి తిప్పుతాను. నీ యాభై ఎనిమిదేళ్ళ జీవితాన్ని తిరిగి నువ్వు బ్రతకొచ్చు...

బ్రతుకుతావా?... అని అడిగితే...తనేమంటాడు.

''వద్దు నారాయణమూర్తీ... అని చేతులు జోడిస్తాడా?''- తిరిగి ఇదే జీవితాన్ని జీవించాలని ఆశపడతాడా?

తన ఆలోచనలకి తనే నవ్వుకున్నారు సీతారామయ్యగారు.

తనని సాటి గార్డులు-ఉద్యోగులు అంతా గౌరవిస్తారు. చాలా అదృష్టవంతుడని పొగుడుతారు. సీతారామయ్య గారంత ఖచ్చితమైన మనిషి లేడని తన ముఖం ముందూ వెనకా కూడా స్తుతి చేస్తారు.

వాళ్ళు అలా పొగడడానికి తనేమంత సుగుణాల పుట్టాకాదు. ఉద్యోగ ధర్మంలో నిక్కచ్చిగా వుంటాడు. లోడింగ్, అన్‌లోడింగ్‌కి చెయ్యి చాపడు. తన కళ్ల ముందు ఎవరు చెయ్యి చాపినా మందలిస్తాడు.

నూటికి తొంభైమంది ఉద్యోగ ధర్మంలో అవినీతికి పాల్పడుతూ వుండడం వల్ల తనలాంటివాడు ఎవడైనా కాస్త నీతిగా ప్రవర్తిస్తే చాలు మహానీయుడని పొగిడేస్తున్నారు జనం. గార్డు ఉద్యోగమంటే బాధ్యతాయుతమైనదే. పైకి చూస్తే... పచ్చ జండా, ఎర్ర జండా వూపుతూ... విజిల్ వేసుకుంటూ తిరిగే మనిషిలా కనిపిస్తాడు గార్డు. కాని రైలుని అన్ని విధాలా రక్షించాల్సింది గార్డు. రైలు ఎక్కినవాళ్ళ అందరి బాధ్యతా గార్డుదే.

ఎందరో ప్రయాణీకులు - పిల్లలు - పాపలు - పెద్దలు- వయసులో వున్నవాళ్ళు - వయసు పైబడినవాళ్ళు - కుర్రు వయసులో వున్న కుర్రవాళ్ళు, వయసు భారాన్ని మోయ లేని వయ్యారి భామలు, నటులు, ఉద్యోగులు, జేబులు కొట్టేవాళ్ళు, బిచ్చగాళ్ళు, పిచ్చివాళ్ళు, రాజకీయ నాయ కులు... ఇలా ఎందరో...

అందర్నీ ఆ ఒడ్డుకి చేర్చాల్సింది - కంటికి రెప్పలా

చిన తను, రేపటి
ఉదయానికల్లా ముసలాడైపోతాడా?

రూల్స్ ప్రకారం తను ముసలాడైపోవాల్సిందే! అంతే... తను రేపట్నించి ముసలాడి క్రిందే లెక్క...


చేతికర్ర ఒకటి కొనుక్కుని సాయంత్రాలు గోదావరి ఒడ్డున షికారు చేస్తూ... ఉద్యోగంలో తనెలాంటి ఘనకార్యాలు చేశాడో... ఇష్టం లేకుండా కష్టపడి వినే కుర్రకారుకి చెప్పుకుంటూ జీవితాన్ని వెళ్ళ మార్చాల్సిందే! తన ఆలోచనలకి మళ్ళీ నవ్వుకున్నారు సీతారామయ్యగారు.

కొందరు కూలి వాళ్లు పంట పొలంలో పాటలు పాడుతూ కోతలు కోస్తున్నారు. యాసతో కూడిన ఆ పాట ఓ క్షణం గాలిలో తేలుతూ... గార్డు పెట్టెని పరామర్శ చేసి వెళ్ళిపోయింది. వేగంగా వెళ్తున్న రైల్లోంచి చూస్తుంటే... ఎంతోమంది యువకులు వ్యవసాయ పనులు చేస్తూ కనపడుతున్నారు.

సీతారామయ్యగారికి కన్నకొడుకు శంకరం గుర్తొచ్చాడు. శంకరం భూదేవిని నమ్ముకుని వ్యవసాయం చేసినా తను ఆనందించేవాడు. కాని శంకరం చెడు స్నేహాలు పట్టాడు.

ఉద్యోగ ధర్మంతో తను ఊళ్లు తిరుగుతుంటే... శంకరం ఊరిమీద పడి తిరిగాడు. తను ఇంట్లో వుండకపోవడాన్నిలవకాశంగా తీసుకుని వాడు విచ్చల విడిగా ప్రవర్తించాడు. వయసు కూడా గోదావరిలా ఒంటి మీదకు పొంగుకుంటూ వస్తుంది. ఆ పొంగుకు వచ్చే ప్రవాహాన్ని పంట పొలాలకి మళ్లిస్తే... పచ్చటి పంటల్ని అందిస్తాయి. మళ్ళించకుండా నిర్లక్ష్యం చేస్తేలడ్డుకట్ట తెంపుకుని ఇల్లూ వాకిలి ముంచెత్తుతాయి.

శంకరం వయసుకు రాగానే దారి మళ్ళించే అవకాశం తనకు లేకపోయింది. వాడు దారి తప్పేశాడు. చివరికి వాడ్ని మరే జైలుకి వేయకుండా రాజమండ్రి సెంట్రల్ జైలుకి వేసేసరికి తనకి తల ప్రాణం తోకకు వచ్చింది.




కాపాడాల్సింది గార్డే.

తను ఎన్నడూ విధి నిర్వహణలో అలక్ష్యంగా లేదు. జీవితంలో మూడుసార్లు - ప్రమాదాల నుంచి తన రైలుని, తన ప్రయాణీకుల్ని రక్షించుకున్నాడు.

పేపర్లు కొనియాడాయి... సర్వీస్ బుక్‌లో ఎఫిషియంట్ గార్డుగా మూడుసార్లు తన గురించి పై అధికార్లు సువర్ణాక్షరాలతో రాశారు.

నలభై ఏళ్ల తన ఉద్యోగ నిర్వహణలో తన విజయాలు, ప్రవర్తన - తన నిజాయితీ పొందుపరచబడ్డ సర్వీస్ బుక్... రిటైర్ అయిన తర్వాత ఎక్కడో మూల రైలు ఆఫీసులో కాగితాల కట్టల మధ్య నలిగిపోయి చెదలుపట్టి చినిగిపోవచ్చుగాని... ఉద్యోగ ధర్మాన్ని తను సక్రమంగా నిర్వర్తించాననే తృప్తి తనకు చూసిపోదు.

రైలు కొవ్వూరు స్టేషన్ సమీపిస్తోంది. ఉద్యోగ జీవితం కొద్ది నిమిషాల్లో పరిసమాప్తి కాబోతోంది. రైలు రాజమండ్రి చేరగానే తన అధికారం అంతం అవుతుంది.

రిటైర్‌మెంట్‌కి యాభై ఎనిమిదేళ్ళ పరిమితి ఏమిటో...?

ఈరోజువరకు ఉద్యోగ ధర్మాన్ని చక్కగా నిర్వహిం

చిన్న దొంగతనాల వాడు తన దృష్టికి రాకుండా కన్నతల్లి చూసిపెట్టేంది. కనుక్కునే తీరిక తనకి లేకపోయింది. తోటకూరనాడే తను తెలుసుకోకపోవడం వల్ల ఇప్పుడు అడపాదడపా జైలుకెళ్ళి కొడుకుని చూసుకోవాల్సి వస్తోంది.

కొడుకుని జైల్లోనైనా చూసుకునే అవకాశం కల్పించిన ఆ దేవుడు, కూతురి విషయంలో ఆ సాయం చేయలేదు. ప్రేమించిన పిచ్చిది పెదవి విప్పి చెప్పుకుండానే ప్రేమించినవాడితో లేచిపోయింది.

లేపుకుపోయినవాడి ప్రేమ నిజమో... బూటకమో... దాన్ని పెళ్ళి చేసుకున్నాడో లేక దాని జీవితాన్ని కుక్కలు చింపిన విస్తరి చేసి విసిరేసి తనదార్ని తను పోయాడో తెలీదు.

ఈ అవసాన దశలో ఆదుకుందికి రెండో కొడుకు ప్రకాశం వున్నాడని సంతోషపడ్డానికి కూడా లేదు. చేతికర్ర లేనిదే రెండడుగులైనా వెయ్యలేడు ప్రకాశం. వాడి పుట్టుకకు తను డ్యూటీలో వున్నాడు.

తర్వాత కూడా తను అలక్ష్యం చేశాడు. తన అలక్ష్యం పోలియో రూపంలో తన బిడ్డని చుట్టుకుంది.

తను బిడ్డ ప్రాణాలు కాపాడుకోగలిగేడేకాని... వాడి నడకను సరిచేయలేకపోయాడు.

ఒక కొడుకు నడతను, మరో కొడుకు నడకను, కూతురి నడవడికను- దేన్నీ తను దిద్దుకోలేకపోయాడు. వీళ్ళ గురించి బెంగపెట్టుకునే రోగిష్టి పెళ్ళాన్ని మాత్రం ఓదార్చగలుగుతున్నాడు అంతే.

రైలు గోదావరి క్రొత్త బ్రిడ్జి మీద నుంచి వెళు తోంది. డగ్... డగ్... డగ్ మనే శబ్దం అవుతోంది. స్టేషన్ దగ్గరవుతోంది. సీతారామయ్యగారి గుండె లబ్ డబ్‌మని కొట్టుకుంటోంది. నరనరాల్లోను- తెలియని ఉద్రేకం. కొద్ది నిమిషాల్లో తన పదవీ విరమణ జరిగి పోతోంది

ఎన్నో రైళ్లు... ఎన్నో ప్రయాణాలు... ఎందరో ప్రయాణికులు... ఎందరో... మరెందరో...

అందర్నీ తను గార్డుగా రక్షించగలిగాడు. గార్డుగా తన విధి నిర్వహణ తను అద్వితీయంగా నిర్వహించాడు. ప్రయాణికులను కన్నతండ్రిలా కాపాడాడు. కాని కన్న తండ్రిగా నిర్వర్తించవలసిన బాధ్యత తను నిర్వహించలేక పోయాడు.

"గార్డు అంటే సీతారామయ్యగారే గార్డు!
ఆయనలా డ్యూటీ వెయ్యడం కష్టం!
ఆయన నిజాయితీ అందరికీ రాదు!
మోస్ట్ ఎఫిషియంట్ గార్డు ... మిస్టర్ సీతారామయ్య!"

'సీతారామయ్య రైలుకే గార్డు ఇంటికి గార్డు కాదు' మనసులో నవ్వుకున్నారు సీతారామయ్యగారు.

గాడ్ గార్డ్ చేస్తాడని తను ఊరుకున్నాడు. డ్యూటీ



## పార్టీ జోకు

**"దేశంలో ఎప్పుడూ రెండే పార్టీలుంటాయి" అన్నారు ముళ్ళపూడి.**

**"ఒకటి పొజిషనల్ — రెండవది అపోజిష నల్."**

విషయం తనెన్నడూ గాడ్ మీద భారం వేయలేదు. తనింటి విషయంలో భారం వేశాడు. గార్డుగా తన డ్యూటీ తను చేశాడు. గాడ్‌గా తన డ్యూటీ గాడ్ వెయ్యలేదు-

రైలు బ్రిడ్జి దాటేసింది. రాజమండ్రి స్టేషన్‌కేసి ఉరకలేస్తోంది.

అదిగో వీరేశలింగం స్కూలు.

కొద్ది నిమిషాలు రైలు ఆగుతుంది.

తను ఉద్యోగంలోంచి వార్థక్యంలోకి అడుగుపెడ తాడు.

దానికింకా కొద్ది నిమిషాలే బాకీ! ఎక్కడా... ఆ డోలు సన్నాయి?...

ప్లాట్‌ఫారం మీద నుంచా?

ఎవరొస్తున్నారో?

రైల్లో నాయకులెవరైనా వస్తున్నారా?

మంత్రులు వస్తున్నారా?

మరుక్షణం సీతారామయ్యగారికి ముందురోజు స్టాఫ్ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

పెట్టెలోంచి తన్ని వెంటనే దిగి వచ్చేయద్దని చెప్పారు. అది తన పదవీ విరమణకి సహ ఉద్యోగులు చేస్తున్న హడావిడి. అదిగో పూలదండలు... డోలు, సన్నాయి వాయిద్యం దగ్గరవుతోంది.

నరాల్లో ఏదో ఉద్రేకం... ఇన్నేళ్ల తన కష్టానికి తగిన ఫలితం...

ప్రయాణికులు, సాటి ఉద్యోగస్థులు, అందరి మధ్యా పెళ్ళికొడుకులా తను పూలదండ వేసుకుని నడవాలి. ఛాతినిండా గాలి పీల్చి వదిలారు సీతారామయ్యగారు.

మరుక్షణం గుండెల్లో సన్నటి మంట.

ఇంటిని గార్డు చేసుకోలేని తను సన్మానానికి అర్హుడా? ముచ్చటగా నలుగురిని సక్రమంగానడిపించలేని తను... ఇన్నివేల మందిని నడిపించాడా? భ్రమకాకపోతే...

రైలు దిగితే జీవితం శూన్యం. రోగిష్టి భార్య, అవిటి కొడుకు... కన్నీళ్ళు... అంతే...

ఈ దండ వేయించుకునే క్షణం మాత్రం అమరం... అంతే...

గుండెల్లో చెప్పలేని బాధ.

బండి ఆగకుండా వుంటే బావుండును!

బండి ఇలా అనంతంగా సాగిపోతే బావుండును!!

గొణుక్కున్నారు సీతారామయ్యగారు.

కాలాన్ని నిలుపుచేయడం కష్టం...

రైలు స్టేషనులోకి ప్రవేశించింది.

ఇంతవరకు వెలుతురులో సాగిన ప్రయాణం... ఇప్పుడు స్టేషన్ తాలుకు రేకులషెడ్ చీకట్లో సాగు తోంది.

కొంచెంసేపు సాగిన తర్వాత ప్రయాణం ఆగి పోతుంది.

తన జీవితం అంతేనేమో! కీర్తి సంపాదించిన సర్వీసు లోంచి రిటైర్‌మెంట్ చీకట్లోకి...

ఆ తర్వాత... ఆ తర్వాత... అంతే.

అదిగో సాటి ఉద్యోగస్థులు చేతులు ఊపుతున్నారు. సుమారు పది పూలదండలు.

బండి ఆగుతుంటే సన్నాయి నాదన శ్రుతి పెరుగు తోంది.

బండి ఆగుతోంది... ఆగిపోతోంది.

ఇన్నేళ్ల తన ఉద్యోగ జీవితం ఒక ముగింపుకు వచ్చిందనడానికి సూచనగా ఇంజను పెద్ద కూత పెట్టింది.

ఆగిపోతోంది... ఆగిపోతోంది. ఆగిపోయింది.

సీతారామయ్యగారు పుస్తకం తెరిచి రైలు రాజమండ్రి చేరిన వేళని నోట్ చేశారు. పక్కన సంతకం చేశారు.

నలభై ఏళ్ల సుదీర్ఘ ప్రయాణానికి స్వస్తి పలికి గార్డు పెట్టె లోంచి ప్లాట్ ఫారం మీద అడుగుపెట్టారు.

బండిలోంచి చూసినప్పుడు కనపడిన పూలదండలు, ఫ్లాష్ కెమేరాలు, సన్నాయి నాదన.. ఇవేవీ ఇప్పుడాయ నకి కనపడడంలేదు. అవన్నీ అల్లుకుపోయాయి.

రోగిష్టి భార్య, అవిటి కొడుకు నిర్జనమైన ఆ ప్లాట్ ఫారం మీద ఆయనకి కనపడ్డారు.

ఒకసారి గుండెనిండా శ్వాసపీల్చి తన 'ఆఖరి ప్రయా ణా'నికి అడుగు ముందుకు వేశారు సీతారామయ్యగారు.

